ప్రజాశక్తి
శనివారం 24 డిసెంబర్ 2022 5
శ్రీ సత్యసాయి





డిగ్రీ కళాశాల మైదానంలో మొక్కలు నాటుతున్న కలెక్టర్ బసంత్‌కుమార్

'అనంత' ట్రాఫిక్ కష్టాలు..!

జిల్లా కేంద్రమైన అనంతపురం నగరంలో ట్రాఫిక్ కష్టాలు అనంతమైనవిగా ఉన్నాయి. విద్యా సంస్థలు, కార్యాలయాలకు వెళ్లే సమయాల్లో ఉదయం, సాయంత్రం ఈ కష్టాలు మరింత అధికంగా ఉంటున్నాయి. వీటిని తొలగించే చర్యలు చేపట్టే వారు లేక ఇబ్బందులు తప్పడం లేదు. ప్రధాన కూడళ్లలోనూ ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నా, ఉపయోగం లేనట్టుగానే ఉన్నాయి. పోలీసు సిబ్బంది ద్వారానే నియంత్రించాల్సి ఉంటోంది.



- కూడళ్లలో సిగ్నల్స్ ఉన్నా.. ఉపయోగం సున్నా..
- ఉన్నతాధికారి ఎవరూ లేని పరిస్థితి
- వాహన దారులకు తప్పని ఇబ్బందులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం నగరం శివారు ప్రాంతాలన్నీ కలిపితే సుమారు మూడు లక్షల వరకు జనాభా ఉంది. ఈ నగరంలో ట్రాఫిక్‌కు ఒక క్రమ పద్ధతిలో నడిపించే వారు లేక అస్తవ్యస్తంగా ఉంటోంది. ప్రధానంగా సప్తగిరి సర్కిల్, శ్రీకంఠం సర్కిల్, తాడిపత్రి బస్టాండ్ సర్కిల్, ధర్మవరం బస్టాండు సర్కిల్‌తోపాటు, జాతీయ రహదారి ఎన్‌హెచ్ 44 కలిసే తపోవనం, రుద్రంపేట వద్ద రద్దీ అధికంగా ఉంటోంది. ఉదయం 8.30గంటల నుంచి పది గంటల్లోపు విద్యా సంస్థలకు వెళ్లే బస్సులు, అటు కియా పరిశ్రమకు వెళ్లే బస్సులు వస్తుంటాయి. ఈ సమయంలో ఈ కూడళ్లలో పెద్దఎత్తున ట్రాఫిక్ జామ్ జరుగుతూ ఉంటోంది. సాయంత్రం ఐదున్నర గంటల సమయంలోనే ఇదే పరిస్థితి ఉంటోంది. ఈ సమయాల్లో ఈ కూడళ్లలో జనం తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఇంకో వైపు న్యూటౌన్, ఓల్డ్‌టౌన్ కలిపే ప్రధాన రహదారిగానున్న టవర్‌క్లాక్ బ్రిడ్జి నిర్మాణపు పనులు సాగుతుండటంతో మొత్తం ట్రాఫిక్ అంబేద్కర్ బ్రిడ్జిపై నుంచి రావాల్సి ఉంటోంది. దీంతో రుద్రంపేట సర్కిల్ నిత్యం రద్దీగా మారుతూ ఉంటోంది. ఇదే సమయాల్లో పోలీసులు కూడా జరిమానాలు విధించే పనులు చేపడుతుండటంతో ట్రాఫిక్‌లో చిక్కుకున్న వారు ఎటు వెళ్లాలో తెలియక అవస్థలు పడుతున్నారు

పనిచేయని సిగ్నల్స్

ప్రధాన కూడళ్లలో సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. అవి మూణ్నాళ్ల ముచ్చటగానే మారాయి. ఇవి ఎక్కడా సక్రమంగా పనిచేయడం లేదు. పోలీసు సిబ్బంది చేతనే నియంత్రిస్తున్నారు. ఆ సిబ్బంది పక్కకు వెళ్తే ట్రాఫిక్ మొత్తం అస్తవ్యస్తంగా మారుతోంది. ప్రమాదాలు కూడా చోటు చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయి.

పర్యవేక్షణ అధికారి కరువు ...

అనంతపురం నగరంలో ట్రాఫిక్‌ను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా పోలీసు స్టేషన్ ఉంది. ఇక్కడ డీఎస్పీ పోస్టు కూడా ఉంది. అయితే డీఎస్పీ ప్రస్తుతం ఎవరూ లేరు.గతంలోనున్న డీఎస్పీ ప్రసాద్‌రెడ్డిని లా అండ్ ఆర్డర్‌కు వేశారు. ఆయన్ను అక్కడికి మార్చాక ఇక్కడ డీఎస్పీ లేరు. కనీసం సిఐ స్థాయి అధికారి కూడా లేరు. ఎస్ఐతోనే మొత్తం ట్రాఫిక్‌ను నెట్టుకొస్తున్నారు.

ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి ఏదీ.?

నగరంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాలంటే ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. కొన్ని ప్రారంభమై పనులు సాగుతుండగా మరికొన్ని ముందుకు సాగడం లేదు. ప్రధానంగా బస్టాండ్ నుంచి గుత్తి రోడ్డుకు నేరుగా కలిపి శాంతి నర్సింగ్‌హోమ్ రోడ్డు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉంది. ఎన్టీఆర్ మార్గ్ ఇటీవల పూర్తి చేయడంతో కాస్త ఇబ్బంది తొలగింది. ఇక రామ్‌నగర్ బ్రిడ్జి కింద భాగంగా ఒకవైపు రోడ్డు వేసినా అటువైపు వాహనాల రాకపోకలు జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోలేదు. దీంతో రామ్‌నగర్ వైపు ఒక్కవైపు రాకపోకలకు సాగి వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. అదే విధంగా పెద్ద వాహనాలు నగరంలోకి ప్రవేశించకుండా వేస్తామని హామీనిచ్చిన అవుట్ రింగు రోడ్డు హామీగానే మిగిలింది. పాతూరులోని ప్రధాన రహదారుల విస్తరణ ముందుకు సాగలేదు. ఉన్న రహదారుల్లోనే జనం కిక్కిరిసిపోయి వెళ్లాల్సి వస్తోంది.

సామాజిక బాధ్యతగా మొక్కలను నాటుదాం

కలెక్టర్ పి.బసంత్ కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్ బసంత్‌కుమార్

ప్రజాశక్తి -పెనుకొండ

ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని కలెక్టర్ బసంత్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం పెనుగొండలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో కల్పతరువు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ఎస్కేయూ వైస్ ఛాన్సర్ రామకష్ణారెడ్డి, పెనుగొండ సబ్ కలెక్టర్ కార్తీక్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలను పెంచడంతోనే మానవ మనుగడ సాధ్యం అవుతుందని తెలిపారు. కళాశాల ఆవరణంలో మొక్కలను పెంచడం వల్ల ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ప్రశాంతత లభిస్తుందన్నారు. ఆర్డీటీ సౌజన్యంతో కల్పతరువు కార్యక్రమం ద్వారా 751 వివిధ రకాల మొక్కలను నాటడం అభినందనీయం అన్నారు. ప్రజలు కూడా జన్మదినోత్సవం, వివాహ వార్షికోత్సవాల సందర్భంగా అవసరమైన ప్రాంతాల్లో మొక్కలను నాటాలన్నారు. శ్రీ సత్యసాయిబాబా 100వ జన్మదినం వేడుకల నిర్వహణ నాటికి పుట్టపర్తి సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు కోటి మొక్కలను నాటే కార్యక్రమం లక్ష్యంగా ఉందన్నారు. బ్రహ్మకుమారి ఈశ్వరీయ నేతత్వంలో జిల్లా వ్యాప్తంగా సుమారు లక్ష మొక్కలను నాటే విధంగా నిర్దేశం చేసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములై కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు. ఎస్కెయు విసి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ నిమిత్తం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించే విధంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నీలం రమేష్‌రెడ్డి, జిల్లా ఉద్యానశాఖ అధికారి చంద్రశేఖర్, ఏపీఎంఐపి పీడీ సుదర్శన్, ఎస్ఈపి ఆర్.గోపాల్ రెడ్డి, జెడి అగ్రికల్చర్ సుబ్బారావు, ఆర్డీటీ టెక్నికల్ డైరెక్టర్ బీర లింగప్ప, బ్రహ్మకుమారి ఈశ్వరీయ ప్రతినిధులు దిలిప్, ఓం నారాయణ, సిస్టర్ హేమలత, మున్సిపల్ కమిషనర్ వంశీకష్ణ, పెనుగొండ ఎఫ్ఎస్ఓ మల్లికార్జున, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ఓబులేసు, రంగనాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

బాధితులను పరామర్శించిన పరిటాల సునీత

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి



బాధితురాలిని పరామర్శిస్తున్న మాజీమంత్రి పరిటాల సునీత

పొట్ట కూటి కోసం కూలి పనులకు వెళ్లి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన, గాయపడ్డ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీమంత్రి పరిటాల సునీత డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందడంతోపాటు మరో 9 మంది గాయపడిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న మాజీమంత్రి పరిటాల సునీత శుక్రవారం అనంతపురంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమాద బాధితులందరూ కూలీ, నాలీ చేసుకుని జీవించేవారన్నారు. అలాంటి వారు మృతిచెందడం, గాయపడటం బాధాకరమన్నారు. వెంటనే మృతిచెందిన మహిళ కుటుంబానికి రూ.5లక్షలు పరిహారం ఇవ్వాలని, గాయపడిన వారికి రూ.2లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆశావర్కర్లకు నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-తాడిమర్రి

మండలంలోని ఆశా వర్కర్లకు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో నియమక పత్రాలు అందజేశారు. పెద్దకోట్ల, చిల్ల కొండయ్యపల్లి, నార్సింపల్లి, ఎం.అగ్రహారం, మర్రిమేకలపల్లి పనిచేస్తున్న ఆశావర్కర్లకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపిపి పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, డాక్టర్ జ్యోతిర్మయి, ప్రజాప్రతినిధులు, ఆస్పత్రి సిబ్బంది, ఆశావర్కర్లు, పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి-ముదిగుబ్బ

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని 7, 8వ వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా తమకు నీటి సమస్య అధికంగా ఉందని మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే ట్యాంకర్లు ఏర్పాటు చేసి నీటి సరఫరా చేస్తామన్నారు. తర్వాత ప్రతి కాలనీకి పైప్‌లైన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరు నారాయణరెడ్డి, సర్పంచి లక్ష్మీదేవి, చెన్నరాయుడు, మల్ల భాస్కర్, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ నాయకుడి హత్యకేసు నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

మసీద్ ఆస్తుల పరిరక్షణ కోసం పోరాడుతున్న మైనారిటీ నాయకుడు షేక్ ఇబ్రహీంను హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని టిడిపి మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగూర్‌హుస్సేన్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా నరసరావుపేట పట్టణంలో మసీద్ అస్తుల పరిరక్షణకోసం పోరాడుతున్న టిడిపి నేత షేక్ ఇబ్రహీంను వైసిపి రౌడీమూకలు అత్యంత పాశవికంగా హత్యచేయడం అమానుషమన్నారు. రాష్ట్రంలో మైనారిటీలపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. నంద్యాలలో సలాం కుటుంబ ఆత్మహత్యను మరిచిపోకముందే ఇలాంటి హత్యాకాండలు జరుగడం దారుణమన్నారు. వైసీపీ ప్రభుత్వం మైనారిటీలపై చేస్తున్న ఆకృత్యాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇబ్రహీం హత్యలో ఎవరెవరికి ప్రమేయం ఉందో వారిని కఠినంగా శిక్షించాలని హంతకులను వెంటనే ఆరెస్టు చేయాలని డిమాండు చేశారు. అలాగే వక్ఫ్ఆస్తులను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు అత్తర్ రహీంబాషా, నాయకులు బాబా ఫకద్దీన్, ఉస్మాన్, షేక్షావలి, షాహిద్, రావులచెరువు కుళ్లాయప్ప, బాబావలి, మాబుసాబ్, ఇమాములు, మున్నీ, నబీరసూల్ పాల్గొన్నారు.

'పల్లె'పై ఆరోపణలు తగదు

పుట్టపర్తి అర్బన్ : టిడిపి సీనియర్ నాయకుడని చెప్పుకుంటున్న పెదరాసు సుబ్రహ్మణ్యం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిపై చేస్తున్న లేనిపోని ఆరోపణలు మానుకోవాలని తెలుగు యువత రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్ సూచించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ అధిష్టానం పల్లెను నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా నియమించిన సంగతి సుబ్రమణ్యంకు తెలియదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా పల్లె ఆదుకుంటున్నారన్నారు. పార్టీ మారుతాడని, సజ్జల రామకృష్ణారెడ్డి ని కలిశాడని పల్లెపై నిందలు వేయడం సరికాదన్నారు. పల్లెపై ఆరోపణలు చేసే ముందు తన స్థాయి ఏమిటో సుబ్రమణ్యం తెలుసుకోవాలని అన్నారు.

రాష్ట్ర భవిష్యత్ కోసం టిడిపిని గెలిపించాలి

ప్రజాశక్తి-ధర్మవరంటౌన్



ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని 7వ వార్డులో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. అంతేగాకుండా టిడిపి హయాంలో ఉన్న ధరలు, ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న ధరల వ్యత్యాసాన్ని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన జగన్‌రెడ్డిని చిత్తుగా ఓడించాలన్నారు. వైసిపి అధికారంలోకి వస్తే ఆరు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన జగన్ మూడున్నరేళ్లలో ఎలాంటి పరిస్థితులు దాపురించాయో అందరికీ తెలుసనన్నారు. జగన్‌రెడ్డి అస్తవ్యస్త పాలనతో రాష్ట్ర తీవ్రంగా నష్టపోయిందన్నారు. రాబోవు ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధిచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు పల్లపు రవీంద్ర, నాయకులు పల్లపు శివశంకర్, పుట్టపర్తి ప్రభాకర్, బంధనాథం కృష్ణమూర్తి, ఆనంద్‌నాయక్, ఆనంద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రి : మండలంలోని దాడితోట పంచాయతీ టిడిపి నాయకులు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కూచి రాము, హర్షవర్ధన్ గుప్తా, వెంగమనాయుడు, రాఘవ, గణేష్ పాల్గొన్నారు.

'పురం' ఇన్‌ఛార్జి కమిషనర్‌గా హరిబాబు

హిందూపురం : హిందూపురం మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా కదిరి పురపాలక సంఘ కమిషనర్ హరిబాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు సెలవులో వెళ్లడంతో ఆయన స్థానంలో హరిబాబును నియమించారు. బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ అన్ని విభాగాల అధికారులతో పాటు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం పురపాలక సంఘ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులు, పన్నుల వసూలు, క్లాప్ కార్యక్రమంపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ రంగరావు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలో హ్యాండ్‌వాష్ స్టేషన్ ఏర్పాటు

పుట్టపర్తి అర్బన్ : పట్టణంలోని హనుమాన్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన హ్యాండ్‌వాష్ స్టేషన్‌ను కమిషనర్ వెంకటరామిరెడ్డి మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణవాసులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు హ్యాండ్‌వాష్ స్టేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూనిసెఫ్ మెప్మా వారి సహకారంతో దీనిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి, తిప్పన్న, పుడా చైర్‌పర్సన్ లక్ష్మీ నరసమ్మ, వైసిపి కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్లు సాయి గీత, భాస్కర్ రెడ్డి, మెప్మా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల తదితరులు పాల్గొన్నారు.

రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వం

జనసేన రాష్ట్ర నాయకులు చిలకం మధుసూదన్‌రెడ్డి



రైతులతో వివరాలు అడిగి తెలుసుకుంటున్న చిలకం మధుసూదన్‌రెడ్డి

ముదిగుబ్బ : వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులను నట్టేట ముంచిందని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు చిలకం మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని సిరగారిపల్లి, దేవరగూడపల్లి, శీలోల్లపల్లి గ్రామాల్లో పర్యటించి పొలాల్లో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేసిన పాదయాత్ర సందర్భంగా అనేక హామీలు ఇచ్చి అమలు చేయడంలో పూర్తిగా విఫలయ్యారన్నారు. ముఖ్యంగా రైతుల పరిస్థితి దారుణంగా తయారైందన్నారు. సబ్సిడీ పనిముట్లు, విత్తనాలు, ఎరువులు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిలకం వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు గుర్రం జయచంద్ర, మధు, కోన శేఖర్, నరేంద్ర, అశోక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు దినోత్సవ వేడుకలు

ధర్మవరం టౌన్ : పట్టణ సమీపంలోని కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు జీవనశైలి, వారుకష్టపడి దేశానికి చేస్తున్న సేవలు, శ్రమను ఎంతో చక్కగా విద్యార్థులందరికీ అర్థమయ్యేలా 'రైతే రాజు' అనే నాటికను ప్రదర్శించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శెట్టిపి నిర్మలాదేవి రైతు ప్రాముఖ్యత, గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సూర్యప్రకాష్‌రెడ్డి, పద్మ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

తాడిమర్రి : మండలంలో రైతు దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పెద్దకోట్లలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిపి పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నాగలి పట్టి, భూమిని దున్ని పంటలు పండించి ప్రజల ఆకలి తీర్చే అన్నదాత సేవలు సమాజంలో మరువలేనివన్నారు. రైతు సేవలను గుర్తించిన ప్రభుత్వం ఎంతో ఘనంగా జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ప్రకాష్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పద్మశాలీయ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎంపిక

ధర్మవరం టౌన్ : పట్టణంలోని మార్కెండేయస్వామి ఆలయంలో శుక్రవారం పద్మశాలీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్రకోశాధికారి తాడూరు చంద్రశేఖర్, అనంతపురం జిల్లా కార్యదర్శి కొంతం శివరుద్రప్ప సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఊట్ల నరేంద్ర, కార్యదర్శిగా నాగమల్లి సతీష్, గౌరవాధ్యకులుగా అందెల మార్కెండేయులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీయ కులస్థుల విద్యార్థులను ప్రోత్సాహించేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీయ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమనపల్లి జగన్నాథ్, ధర్మవరం పట్టణ పద్మశాలీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు జక్కా చిన్న సింగారయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులను కాపాడుదాం

బుక్కపట్నం : బాల్య వివాహాలను అరికట్టి బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపుదామని ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీపీ శ్రీధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో మండల స్థాయి బాల్య వివాహ నిరోధక, పర్యవేక్షణ చైల్డ్ లైన్ 1098 అడ్వైజరీ బోర్డును ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్ర రూపం దాల్చిందని, బాల్యవివాహాలు, బాలలపై వేధింపులు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. ఈనేపథ్యంలో వాటిని నిరోధించడానికి అధికారులతో కలిసి బాల్యవివాహ నిరోధక కమిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అధికారులు, చైల్డ్ లైన్ 1098 స్వచ్ఛంద సంస్థ కలిసి బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపేందుకు పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీలత గోవర్ధన్ రెడ్డి, సిడిపిఒ శాంతిలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ రామకృష్ణ, వైద్యాధికారి సునీల్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ ఆదినారాయణ, ఎపిఎం భాస్కర్‌రెడ్డి, వ్యవసాయ అధికారి సతీష్ బాబు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : లింగవివక్షత వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో వెలుగు మహిళ సంఘాల సభ్యులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం సూర్యనారాయణ, సిసిలు మోహన్ రెడ్డి, చెన్నకేశవులు, వరప్రసాద్, చౌడయ్య, ప్రసాదు, మహిళా సంఘం న నాయకులు సంధ్య, శైలజ కుమారి తదితరులు పాల్గొన్నారు.



లేపాక్షిలో ర్యాలీ నిర్వహిస్తున్న మండల సమాఖ్య సభ్యులు

లేపాక్షి : మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన నందీశ్వర మండల సమాఖ్య ఈసీ సమావేశంలో బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మహిళా హక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య సభ్యులు గాయత్రమ్మ, అలివేలమ్మ పుష్ప, షాహినా, గంగరత్నమ్మతో పాటు డీపీఎం ఫైనాన్స్, ఏరియా కోఆర్డినేటర్ రామిరెడ్డి, ఎపిఎం జయచంద్ర, సీసీలు రాజప్ప, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలు

రొద్దం : మండలంలోని పెద్దకొడిపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారులు కంది పంటకోత ప్రయోగాలను శుక్రవారం నిర్వహించారు. ఎంపిపి చంద్రశేఖర్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎఒ నివేదిక, ఎఇఒ అంజాద్, నాగభూషణం, వజీర్‌బాషా, నరసింహులు, రాము తదితరులు పాల్గొన్నారు.

కోవిడ్ నిబంధనలు పాటించండి

మడకశిర : కరోనా మహమ్మారి మరోసారి విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలు కోవిడ్ నిబంధనలు పాటించాలని పెనుగొండ డివిజన్ ఉపవైద్యాధికారి డాక్టర్ మంజువాణి కోరారు. ఈ మేరకు ఆమె శుక్రవారం మడకశిరలో పర్యటించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు బూస్టర్ డోస్ టీకా వేయించుకోవాలని సూచించారు. జ్వరం, దగ్గు, ఒళ్ళు నొప్పులు, విరేచనాలు, చాతి నొప్పి వంటి లక్షణాలు ఉండి వాసన తెలియకపోయినా వెంటనే ఆసుపత్రికి వెళ్లి కోవిడ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా కోవిడ్ నిబంధనలు పాటించాలని కోరారు.

హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

నల్లచెరువు : మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు మండల వైద్యాధికారి డాక్టర్ గణేనాయక్ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలను శుక్రవారం నిర్వహించారు. అసరమైన వారికి మందులు అందజేశారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ రామచంద్రారెడ్డి, సూపర్వైజర్ సుధాకర్, హెల్త్ అసిస్టెంట్లు సూర్యనారాయణ రెడ్డి, మున్నా, శ్రీనివాసరెడ్డి, ఎఎన్ఎం యోగేశ్వరి, ఆశ కార్యకర్త అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌వాష్ స్టేషన్ ప్రారంభం

మడకశిర : పట్టణంలోని ప్రభుత్వ వైద్య విధానపరిషత్ ఆసుపత్రి ఆవరణంలో హ్యాండ్ వాష్ స్టేషన్‌ను మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి శుక్రవారం ప్రారంభించారు. మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హ్యాండ్ వాష్ స్టేషన్‌ను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చే రోగులు ప్రజలు ప్రతి ఒక్కరూ హ్యాండ్‌వాష్ స్టేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్ రావు, మెప్మా ఉద్యోగులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు పరిశీలన

పెనుకొండ : మండలంలోని ఎర్రమంచి గ్రామంలోని రైతు భరోసా కేంద్రం నందు చేపట్టిన రబీ 2022 పంట నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి వై.వి. సుబ్బారావు శుక్రవారం పరిశీలించారు. పంట సాగు చేసిన రైతులు తప్పకుండా ఈ పంట నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు స్వయంప్రభ, మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్, వీఆర్వో రమేష్ బాబు, రైతు భరోసా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమం వైసిపితోనే సాధ్యం

బుక్కపట్నం : మైనార్టీల సంక్షేమం వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, సర్పంచి నాగలక్ష్మి రాజు తెలిపారు. ఎమ్మెల్యే ఆర్థిక సహాయంతో కోటవీధిలోని మసీదుకు నీటి సౌకర్యం కోసం బోరుబావిని శుక్రవారం తవ్వించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంతోనే మైనార్టీల సంక్షేమం సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీలత గోవర్ధన్ రెడ్డి , ఎంపీడీవో శ్రీనివాసులు , కో ఆప్షన్ సభ్యులు యూసఫ్, మైనార్టీ నాయకుడు మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ

కదిరిటౌన్ : క్రీడలలో రాణించే విద్యార్థులకు వారిని ప్రోత్సహించే విధంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో టీషర్టులు పంపిణీ చేసినట్లు రోటరీక్లబ్ అధ్యక్షులు రంజిత్ తెలిపారు. మున్సిపల్ హై స్కూల్ ఆవరణంలో నిర్వహించిన క్రీడా కార్యక్రమంలో పిఇటి శివకుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా రోప్ స్కిప్పింగ్ పోటీలలో మొత్తం 400మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. పోటీల సందర్భంగా క్రీడా కారులుకు మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ బోజనాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకటరమణ నాయుడు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కార్మిక సమరభేరి యాత్రను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్

ప్రజాశక్తి -పెనుకొండ

ఈనెల 28న ప్రారంభమయ్యే కార్మిక సమరభేరి యాత్రను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిధి గృహం వద్ద వద్ద సిఐటియు అనుబంధ సంఘాల నాయకులతో సిఐటియు మండల కార్యదర్శి బాబావలి అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మూడు ప్రాంతాలు నుంచి ప్రారంభమయ్యే కార్మిక సమరభేరి యాత్రలు జనవరి 2వ తేదీన భీమవరానికి చేరుకుంటాయన్నారు. హిందూపురంలో ప్రారంభించే జాతాకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గఫూర్ హాజరవుతున్నారని తెలిపారు. కార్మికుల కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పన కోసం జరిగే కార్మిక సమరభేరి జాతలో ఉద్యోగ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్టు రంగం రాష్ట్ర నాయకులు రఫీ , బాబా, గౌస్ లాజం, సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు బావమ్మ, నగర పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు వెంకటేష్, రిక్షా నర్సింహులు, ఈ వెంకటేష్, తిప్పన్న, ఆటో కార్మికుల నాయకులు వజ్రం నాగప్ప, భవననిర్మాణ కార్మిక సంఘం నాయకులు మహేష్, శ్రీరాములు, నాగరాజు, బాబు, అంజి తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పదంగా మారిన ఆశావర్కర్ నియామకం



ఆందోళన చేస్తున్న రెడ్డిసంఘం నాయకులు, తదితరులు

అధికారపార్టీలో ఆధిపత్యపోరు
ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

చిలమత్తూరు : ఆశా కార్యకర్తల నియమక అంశం రోజురోజుకూ వివాదస్పదం అవుతోంది. మొరసల పల్లి పంచాయతీలో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్త పోస్టు తమ వర్గానికి కావాలంటే తమ వర్గానికి కావాలని అధికారపార్టీలోని రెండు వర్గాలు బాహాబాహి దిగడం మండల వైద్యాధికారిపై వాదనకు దిగడం ఆయన రద్దు చేశామని ప్రకటనలు ఇవ్వడం నిత్యకృత్యంగా మారింది. ఈ నేపథ్యంలో తాజాగా కులసంఘాలు సైతం ఈ వర్గపోరులోకి ఎంట్రీ ఇచ్చాయి. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మహిళ ఆశా వర్కర్ గా నియమక పత్రం పొందిన తర్వాత వైసిపి నాయకుడు అడ్డుతగిలి ఆ మహిళపై దురుసుగా ప్రవర్తించాడని ఆ వైసిపి నాయకుడితో పాటు అతనికి సహకరించిన ముగ్గురుపై మహిళ ఫిర్యాదు చేసింది. అయితే పోలీసులు ఇంతవరకు కేసు నమోదు చేయలేదని విమర్శిస్తూ రెడ్డి సంఘం నాయకులు శుక్రవారం ఆందోళనకు దిగారు. హిందూపురం కొడికొండ చెక్‌పోస్టు రోడ్డుపై కూర్చొని ఆందోళనకు దిగారు. ఫిర్యాదులో పేర్కొన్న వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో ఎస్ఐ శ్రీనివాసులు సర్దిచెప్పి మహిళకు న్యాయం చేస్తామని హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఇంతలోనే మరో వర్గానికి చెందిన మొరసలపల్లి సర్పంచి, ఎంపిటీసి తమ పంచాయతీలో అన్ని కులాలు ఐక్యంగా ఉన్నాయని మొరసల పల్లి పంచాయతీకి చెందిన ఓ వ్యక్తి కులం పేరుతో రెచ్చకొడుతూ బిసిలను అవమానపరుస్తున్నారని పోలీసుస్టేషన్లలో ఫిర్యాదు చేశారు. మొత్తానికి ఓ ఆశా కార్యకర్త పోస్ట్ నియామకంలో రెండు వర్గాల మధ్య మొదలైన ఆధిపత్య పోరులో ఇటు వైద్య, అటు పోలీస్ శాఖకు తలనొప్పిగా మారింది. ఇప్పటికైన వైసిపి అధిష్టానం కలుగచేసుకొని పారదర్శకంగా ఆశాకార్యకర్త పోస్టు భర్తీకి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



కాలనీలో పరిసరాలను పరిశీలిస్తున్న డిఎంహెచ్‌ఒ, తదితరులు

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

పుట్టపర్తి అర్బన్ : ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారి ఎస్‌వి కృష్ణారెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక వైద్య సిబ్బందితో కలసి పట్టణంలోని సాయి నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మురుగునీటి నిల్వలు ఉండరాదని వారానికి ఒకసారి నీటి తొట్టెలను శుభ్రంగా చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ నగేష్, జిల్లా మలేరియా యూనిట్ అధికారి కుళ్లాయప్ప నాయక్, ఎఎంఒ లక్ష్మీ నాయక్, వైద్య సిబ్బంది రమణమ్మ, అనుపమ, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

కటారుపల్లి సచివాలయం తనిఖీ

గాండ్లపెంట : మండల పరిధిలోని కటారుపల్లి సచివాలయాన్ని ఎంపీడీవో డి. అంజినప్ప శుక్రవారం తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే ఆయుష్ మాన్ భారత్ సర్వే గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

గోరంట్ల : పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబులను జెడ్పీటీసీ జయరాం నాయక్ చేతులమీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ గోపాల్ నాయక్, వైసిపి మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పుట్టగుండ్లపల్లి సర్పంచి నర్సిరెడ్డి, మేదర శంకర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రొద్దం : మండలంలోని సానిపల్లి ఎంపియుపి పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. హెచ్ఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పరమేష్, స్కూల్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసులు, ఎంపీటీసీ శంకర్ రెడ్డి, గ్రామస్తులు కిష్టప్ప, జయచంద్ర, నాగేంద్రతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోడల్ టెస్టు పేపర్లు పంపిణీ

గాండ్లపెంట : స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలోని పదోతరగతి విద్యార్థులకు కదిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మోటర్ టెస్టు పేపర్లను శుక్రవారం పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పూర్వ విద్యార్థి రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సిఎస్ ఇస్మాయిల్ ఆజాద్ పుట్టినరోజు సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఆరు సబ్జెక్టులకు సంబంధించి మోడల్ పేపర్స్ అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పామిడి ముంతాజ్ అలి, జయరాములు, చిన్నప్పయ్య, విశ్వనాథరెడ్డి, ల్యాబ్ అసిస్టెంట్ జుబేర అహ్మద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న అధికారులు, తదితరులు

వినియోగదారుల హక్కులు కాపాడుదాం

ప్రజాశక్తి-హిందూపురం

వినియోగదారుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తహశీల్దార్ ప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో సువర్ణ భారతీ జూనియర్ కళాశాల, ఎంజిఎం విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌తో పాటు పౌరసరఫరాల శాఖ అధికారిణి హరతి, తూనికల కొలతల శాఖ ఇన్స్‌పెక్టర్ శివశంకర్ మాట్లాడుతు వినియోగదారుల హక్కులు, బాధ్యతల పట్ల చైతన్యం కల్పిస్తున్నామన్నారు. వినియోగదారులు ఏదైనా వస్తువులు కొనుగోలు చేసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ విషయంలో వారు చైతన్యవంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాస్కర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, స్టోర్ డీలర్లు, విద్యార్థులు, ఆయా కళాశాలల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచకపాలన : టిడిపి

మడకశిర : రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విమర్శించారు. శుక్రవారం మండల పరిధిలోని బుళ్ళసముద్రం గ్రామంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల గురించి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా బుళ్ళసముద్రం గ్రామంలో వైసిపికి చెందిన నాగరాజప్ప, గంగయ్య, ఓబుల నరసింహ, ఓబులేశు, రవి, డిజె హనుమంతు,క్యాంపురం వడ్డే సీన తదితరులు మాజీ ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు మనోహర్, ప్రధాన కార్యదర్శి కోట్ల రంగేగౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, కన్నా తదితరులతో పాటు నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

పెనుకొండ : జగన్ పోవాలని చంద్రబాబు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బోయ పేటలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో బికె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు నాయకులు అశ్వర్థనారాయణ, బోయ అనీల్, బాలకృష్ణ, రాము తదితరలుఉ ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సవితమ్మ, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, మునిమడుగు వెంకట రాముడు, మాజీ ఎంపీపీ కేశవయ్య, కురుబ కృష్ణమూర్తి, లక్ష్మీనారాయణ రెడ్డి, గుట్టూరు సూర్యనారాయణ, శ్రీనివాసులు, నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి రఘువీరా చౌదరి,రామలింగ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : పుట్టపర్తి నగర పంచాయతీలోని ఎనుములపల్లిలో నిర్వహించిన ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన్న మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రంలోని ప్రజలందరూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూడున్నర ఏళ్ల పాలనలో ఒక్క ప్రాజెక్టు గాని నిర్మించలేదని ఒక్క పరిశ్రమ గాని నెలకొల్పలేదని అన్నారు. రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి, నాయకులు సామకోటి ఆదినారాయణ, చిమిరాల సుధాకర్, దయ్యాల ఉమాపతి, జయప్రకాష్, కేశవ నాయుడు, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.





ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొన్న పార్థసారథి, పల్లె రఘునాథరెడ్డి, తదితరులు

కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేత


ప్రజాశక్తి-హిందూపురం


హిందూపురం పురపాలక సంఘంలో ప్రజారోగ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న దస్తగిరి సాబ్ విధి నిర్వహణలో మృతిచెందాడు. ఈనేపథ్యంలో కారుణ్య నియమకాల్లో భాగంగా ఆయన కుమార్తె ఇశ్రత్‌కు ప్రభుత్వం నాన్ పిహెచ్ వర్కర్‌గా నియమిస్తు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను ఇశ్రత్‌కు మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ తన చాంబర్‌లో శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మద్దన జయరాములు, గిరీష్, మల్లికార్జునలు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అగళి : ప్రజాసంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి అన్నారు. మండలంలోని మధూడి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందజేస్తున్న ప్రజాసంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మహేంద్ర, కురుబసంఘం జిల్లా నాయకులు చంద్రప్ప వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : మండలంలోని ముండ్లవారిపల్లి, చిన్నపల్లి, కోటపల్లి, మబ్బువారిపల్లి గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ప్రతి గడపను సందర్శించి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గల సమస్యలను తెలుసుకొన్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, ఎస్ఎండి ఇస్మాయిల్, కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, ఎంపీడీవో నరసింహులు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





మడకశిర, తనకల్లు మండలాల్లో ప్రజాసమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యేలు తిప్పేస్వామి, సిద్ధారెడ్డి



సమావేశంలో పాల్గొన్న టిడిపి నాయకులు

వైసిపి పాలనకు చరమగీతం పాడుదాం : టిడిపి

తనకల్లు : వైసిపి పాలనకు చరమగీతం పాడుదామని టిడిపి నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని అనంత మహిళా మండలి సెంటర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి మండల నాయకులు మాట్లాడారు. ఈనెల 25న స్థానిక పివికె ఫంక్షన్ హాల్‌లో టిడిపి మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ హాజరు అవుతారని చెప్పారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ బిగం శంకర్ నాయుడు, రాజారెడ్డి, మహిళా కన్వీనర్ తోట సరోజమ్మ, నాయకులు మస్తాన్ వలి, కావడి ప్రవీణ్ కుమార్, సోంపాల్యం నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోండి

పుట్టపర్తి అర్బన్ : క్రిస్మస్ వేడుకలు, జనవరి 1న జరుపుకునే వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని పుట్టపర్తి పట్టణ సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి ప్రజలకు సూచించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 25న, జనవరి 1న జరుపుకునే వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. పుట్టపర్తి పవిత్రతను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి హంగామా చేయరాదన్నారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.